మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ


www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 20.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 256 ‖ వెల (Price) రూ.6.50 | భీష్మ ఏకాదశి


మంగళవారం, సూర్యోదయం: 6-40, సూర్యాస్తమయం: 6-19. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి ఉదయం 9-55 వరకు, తదుపరి ద్వాదశి. నక్షత్రం: ఆరుద్ర పగలు 12-13 వరకు, తదుపరి పునర్వసు. వర్జ్యం: రాత్రి 1-16 నుంచి రాత్రి 3-00 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-00 నుంచి ఉదయం 9-47 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-15 నుంచి రాత్రి 12-04 వరకు. అమృతకాలం: లేదు.



- **పులికి ఉన్న స్పృహ.. మనిషికేదీ?**

పులికి అడవులే ఆవాసం. అక్కడి నీటి చెలిమెలో దాహార్తిని తీర్చుకుంటుంది. కానీ దాని పరిసరాల్లోకి మనిషి వెళ్తున్నాడు. కలుషితం చేస్తున్నాడు. పర్యావరణానికి హాని కలిగిస్తూ అడవినీ బలిపెడుతున్నాడు. ప్లాస్టిక్ వాడకంపై మనుషులకు కనువిప్పు కలిగేలా వ్యవహరించిందో టైగర్.

*మహారాష్ట్రలో చంద్రాపూర్ జిల్లాలోని తడోబా నేషనల్ పార్కులో ఓ కొలనులో సందర్శకుడు పారేసిన ప్లాస్టిక్ బాటిల్ ఓ పులి కంటపడింది. అది ఆ చెరువులోకి దిగి ఆ బాటిల్‌ను నోట కరుచుకొని బయటకు తెచ్చి చెత్తను ఉంచే చోట పడేసింది. పులి చొరవను అక్కడే ఉన్న వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ దీప్ కతికర్ తన కెమెరాలో బంధించారు. పులి కాదు.. స్వార్థంకోసం పర్యావరణాన్ని బలిపెడుతున్న మనిషి కదా అసలైన క్రూరజీవి!*

- **సాగునీళ్లివ్వకుండా సంపుతరా?**



మిడ్‌మానేరు కుడికాలువ చివరి ఆయకట్టు పొలాలు నీరందక ఎండిపోతున్నయ్. దీంతో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గుజ్జులపల్లి రైతులు పురుగుమందు డబ్బాలతో నిరసనకు దిగారు. నీళ్లివ్వకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తంచేశారు.

# పంట ఎండిందని రైతు ఆత్మహత్య

- నాలుగెకరాలు నాటేస్తే ఎకరం ఎండింది
- వేసిన మూడు బోర్లూ ఎత్తిపోయినయ్
- సాగు, ఇతరాలకు రూ.32 లక్షలైన అప్పు
- తీర్చేమార్గం కానరాక రైతు బలవన్మరణం
- పొలం వద్దే ఉరేసుకున్న సాయిమల్లయ్య
- జనగామ జిల్లా నారాయణపూర్‌లో విషాదం



› 3

# కర్ణాటక పంజా

## తుంగభద్రపై బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి ప్లాన్

## నావలి జలాశయం సామర్థ్యం పెంపునకూ ప్రయత్నాలు



- ఎల్ఎల్‌సీకి సమాంతరంగా మరో కాలువ తవ్వకం
- పూడిక పెరిగిందనే సాకుతో ప్రాజెక్టుల నిర్మాణం
- రాయచూర్ జిల్లాలో మరో బరాజ్‌కు యోచన
- ఇప్పటికే అప్పర్‌భద్ర ప్రాజెక్టు పనులూ వేగవంతం
- తెలంగాణకు తీవ్ర నష్టం.. ఇంజినీర్ల ఆందోళన

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): తుంగభద్ర నదీ జలాలను కొల్లగొట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తెలంగాణ పాలిట శాపంగా మారుతాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇప్పటికే నావలి రిజర్వాయర్‌ను విస్తరించేందుకు చర్యలు చేపట్టిన కర్ణాటక ప్రభుత్వం మరో బరాజ్ నిర్మాణానికి సిద్ధమవుతున్నది. తాజా బడ్జెట్‌లో అందుకు రూ.158 కోట్లు కేటాయించింది. అదే జరిగితే తెలంగాణకు కృష్ణా జలాలు వచ్చే అవకాశమే ఉండబోదని ఇంజినీర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 230 టీఎంసీల నీటిని వినియోగించుకునే లక్ష్యంతో తుంగభద్ర డ్యామ్‌ను నిర్మించారు. తుంగభద్ర డ్యామ్ కింద కర్ణాటకలో 9,30,626 ఎకరాలు, ఏపీలో 6,25,097, తెలంగాణలో 87 వేల ఎకరాల ఆయకట్టుకు ఉన్నది. డ్యామ్‌లో పూడిక పెరగడంతోపాటు వరద ప్రవాహాల్లో వచ్చిన మార్పుల ఫలితంగా కేటాయించిన మేరకు నీటిని వినియోగించుకోలేని పరిస్థితి › 2వ పేజీలో

### ఎల్లంపల్లి సగం ఖాళీ!

- ప్రస్తుతం ఉన్నది 11 టీఎంసీలే
- ఈ సీజన్‌కు అవి ఏమాత్రం సరిపోవు
- కడెం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదలండి
- ప్రభుత్వానికి అధికారుల ప్రతిపాదన

› 2

### వాగులకు నీళ్లివ్వండి

- కప్పలవాగు, పెద్దవాగుకు 300 క్యూసెక్కులు విడుదల చేయండి
- ఇరిగేషన్ అధికారులకు రైతుల తరఫున వేముల ప్రశాంత్‌రెడ్డి లేఖ



# కాళేశ్వరం పిల్ వెనుక ఎవరున్నరో తేలుస్తం

- ఇది ప్రజా ప్రయోజనమా లేక ప్రచార వ్యాజ్యమా?
- పిల్ ఉద్దేశాలేమిటో విచారణలో తేటతెల్లం
- తేల్చి చెప్పిన హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యం వెనుక ఎవరున్నారో తమకు తెలుసునని హైకోర్టు పేర్కొన్నది. ఏవో ఉద్దేశాలతో పిల్ దాఖలు చేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యమా..? ప్రచార వ్యాజ్యమా..? అని ప్రశ్నించింది. పిటిషనర్ తనకు తాను సీనియర్ అడ్వకేట్‌గా పేర్కొనడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. పిల్ వెనుక ఉద్దేశాలు ఏమిటో, పిల్ దాఖలు వెనుక ఎవరున్నారో విచారణలో తేల్చుతామని వెల్లడించింది. పిల్‌ను సవరించాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వ్యవహారాలపై విచారణ జరిపించాలని, › 2వ పేజీలో

# 563 పోస్టులతో గ్రూప్-1

## టీఎస్‌పీఎస్సీ రీనోటిఫికేషన్

- 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తులు
- అందరూ మళ్లీ దరఖాస్తు చేయాల్సిందే
- కొత్తవారు మాత్రమే ఫీజు చెల్లించాలి
- మే లేదా జూన్‌లో ప్రిలిమ్స్ పరీక్ష..
- సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మెయిన్
- పాత నోటిఫికేషన్ రద్దుచేసిన టీఎస్‌పీఎస్సీ
- రాష్ట్ర చరిత్రలో నోటిఫికేషన్ రద్దు ఇదే తొలిసారి



హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): స్టేట్ క్యాడర్‌లో ఐఏఎస్, ఐపీఎస్‌లతో సమానమైన 563 పోస్టులతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త గ్రూప్-1 నోటిఫికేషన్ జారీచేసింది. ఇంతకుముందు 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) సోమవారం ప్రకటించింది. ఆ వెంటనే కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్ -1 ప్రిలిమ్స్‌ను రెండుసార్లు నిర్వహించగా, ఆ రెండు పరీక్షలు రద్దయ్యాయి. పేపర్ లీకేజీ కారణంగా ప్రిలిమ్స్‌ను ఒకసారి టీఎస్‌పీఎస్సీ రద్దు చేయగా.. రెండోసారి హైకోర్టు రద్దు చేసింది. ఇటీవల › 8వ పేజీలో


### ఫస్ట్ రాసినోళ్లకే వంద పర్సెంటైల్

- తొలి షిఫ్ట్‌లో 8 మందికి.. తర్వాతి షిఫ్టుల్లో ఒకరిద్దరికే
- పేపర్ సులభంగా రావడమే వంద పర్సెంటైల్‌కు కారణం
- జేఈఈ మెయిన్ -1 పరీక్షల్లో ఇదీ పరిస్థితి

› 8

# రైతుబంధుకు ఉపగ్రహ సర్వే

- రిమోట్ సెన్సింగ్ సర్వే చేపట్టాలని నిర్ణయం
- సాగు, బీడు భూముల లెక్క తేల్చనున్న సర్కారు
- ఇప్పటికే కేంద్ర సాంకేతిక శాఖతో సంప్రదింపులు
- కొత్త నిబంధనలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- భూముల వివరాలు రాగానే మార్గదర్శకాలు



హైదరాబాద్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): రైతుభరోసా (రైతుబంధు) పథకం అమలుకు కొత్త నిబంధనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్టు తెలుస్తున్నది. రాష్ట్రంలోని సాగు భూములు, బీడు భూముల లెక్కలు తేల్చేందుకు రిమోట్ సెన్సింగ్ సర్వే చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. ఉపగ్రహ ఛాయా చిత్రాల ద్వారా భూముల స్వరూపాన్ని తెలుసుకోనున్నది. ఇందుకోసం హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్‌ఆర్‌ఎస్‌ఈ) సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఎన్‌ఆర్‌ఎస్‌ఈ కేంద్ర సాంకేతిక శాఖ పరిధిలో ఉండటంతో కేంద్రం అనుమతి తీసుకునేందుకు › 3వ పేజీలో



# సర్కారు క్వారీ.. ప్రైవేటు స్వారీ

## గుండ్రాత్‌పల్లిలో చార్జీల దందా.. కాంగ్రెస్ నేతలు, అధికారుల దోపిడీ

- డీడీలు ఉన్నా అక్రమంగా మామూళ్లు
- లారీకి అదనంగా కనీసం వెయ్యి వసూలు
- ఒక్కోసారి 3,000 వరకూ గుంజుతున్నరు
- రోజూ సగటున 530 లారీల్లో రవాణా
- రెన్యువల్ చేయక మూతపడిన రీచ్‌లు
- ఎగబడుతున్న లారీల యజమానులు
- సొమ్ము చేసుకుంటున్న ప్రజాప్రతినిధులు

వరంగల్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుకపై పెట్టిన అనధికారిక నిబంధనలు కొందరికి లాభంగా మారితే, వినియోగదారులకు మాత్రం భారంగా మారుతున్నాయి. గత ప్రభుత్వం అనుమతినిచ్చిన ఇసుక రీచ్‌లలో తవ్వకాలు నిలిపివేయాలని, అనుమతి గడువు రెన్యువల్ చేయవద్దన్న ప్రభుత్వం ఆదేశాలతో దాదాపు అన్ని రీచ్‌లు మూతపడ్డాయి. తవ్వకాలు ఆగిపోవడంతో ఇప్పటికే క్వారీల్లో ఉన్న ఇసుక కోసం లారీల యజమానులు ఎగబడుతున్నారు. దీనిని సొమ్ముచేసుకునేందుకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ స్టేట్ మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు కలిసి దోపిడీకి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్వారీల్లోని ఇసుక కోసం లారీల యజమానులు నిర్దేశించిన మొత్తానికి ఆన్‌లైన్‌లో డీడీలు తీసుకుంటారు. ఆ › 3వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 73 | 135 | 228 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 157 | 259 |

Conditions Apply

Issued in the interest of consumers


### ఆరోసారీ హాజరుకాని సీఎం కేజ్రీవాల్

- మనీలాండరింగ్ కేసులో మళ్లీ సమన్లు పంపనున్న ఈడీ!
- కోర్టు విచారణలో ఉండగా సమన్లు ఎలా పంపుతారు?: ఆప్

› 5



### ఏటా రెండుసార్లు బోర్డు పరీక్షలు

- 2025-26 విద్యాసంవత్సరం నుంచి అమలు
- 10, 12 తరగతుల పరీక్షలపై కేంద్రం

› 5

### కనీస మద్దతు ధరపై ఐదేండ్ల ఒప్పందం!

- రైతులతో కేంద్ర సంస్థల కాంట్రాక్టు
- ఐదేండ్లపాటు పప్పులు, మక్క, పత్తి పంటలకు కనీస మద్దతు ధర
- కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన
- తిరస్కరించిన రైతు సంఘాలు
- నాలుగో దఫా చర్చలూ విఫలం

› 5